నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు PAGES : 12




యువ బలం : కౌటాలలో బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో కలిసి జై కొడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప

# జన హోరు ప్రచార జోరు

..12లో

## దూకుడు పెంచిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు

- విస్తృతంగా పర్యటిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..
- రోడ్‌షోలకు విశేష స్పందన.. తరలివస్తున్న ప్రజలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా చేరికలు



అదిగో అభివృద్ధి.. ఆశీర్వదించండి : కెరమెరి ప్రచారంలో కోవలక్ష్మి



అవ్వా గుర్తుందిగా : దండేపల్లి మండలం పెద్దపేటలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న దివాకర్‌రావు



కన్నెపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



విజయ తిలకం : చెన్నూర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు మంగళ హారతులతో స్వాగతం పలికి బొట్టు పెడుతున్న మహిళలు

**పల్లెల్లో బీఆర్‌ఎస్ ప్రచారం హోరెత్తుతున్నది.** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. సమావేశాలు, సభలు, రోడ్‌షోలతో దూసుకెళ్తుండగా, ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నది. కాంగ్రెస్, బీజేపీల కట్టు కథలను నమ్మి మోసపోవద్దని.. బీఆర్‌ఎస్ చేపట్టిన పదేళ్ల ప్రగతిని చూసి జై కొట్టాలని పిలుపునిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. సోమవారం చెన్నూర్‌లో విప్ బాల్క సుమన్, కన్నెపల్లి మండలం కొత్తపల్లిలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దండేపల్లి మండలం కాసిపేట, పెద్దపేటలో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, రెబ్బెన మండలం కొత్తపులికుంట, కొత్తగూడ, కెరమెరిలో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, కౌటాలలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచారం చేశారు. ఇక ఆయాచోట్ల పెద్ద సంఖ్యలో యువకులు గులాబీ తీర్థం పుచ్చుకోగా పార్టీకి మరింత బలం చేకూరింది.

---

## ఎనిమిది నియోజకవర్గాల్లో 38 నామినేషన్ల తిరస్కరణ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని** ఎనిమిది నియోజకవర్గాల్లో 38 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. బోథ్ నియోజకవర్గం నుంచి 13 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఒక్కటి.. ఖానాపూర్‌లో 17 మందికి నాలుగు.. నిర్మల్‌లో 21 మందికి ఏడు.. చెన్నూర్‌లో 30 మందికి ఆరు, బెల్లంపల్లిలో 25 మందికి తొమ్మిది.. మంచిర్యాలలో 25 మందికి మూడు.. సిర్పూర్(టీ) 33 మందికి ఐదు, ముథోల్‌లో 23 మంది నామినేషన్లు వేయగా మూడు తిరస్కరణకు గురయ్యాయి.

*- ఆదిలాబాద్, నవంబర్ 13(నమస్తే తెలంగాణ)*

# ఉచిత విద్యుత్.. స్వర్ణయుగం

## స్వరాష్ట్రంలో నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన కరెంటు

..2లో

- ఐదున్నరేండ్లుగా సేద్యానికి త్రీఫేజ్ పవర్ సరఫరా
- పచ్చని పంటలతో కళకళలాడుతున్న భూములు
- ఉమ్మడి జిల్లాలో 1.43 లక్షల వ్యవసాయ కనెక్షన్లు

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని** కాంగ్రెస్ పాలనలో కరెంటుకు కటకట. ఎప్పుడు వచ్చేదో.. ఎప్పుడు పోయేదో తెలిసేది కాదు. అరకొరగా విద్యుత్ ఇవ్వడంతో నీరు రాక, మడి పారేది కాదు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే వారు. పొలంలోనే విద్యుత్ షాక్ తగిలి చనిపోయిన సందర్భాలు కోకొల్లలు. రాత్రిళ్లు మోటర్ పెట్టడానికి పోతే విష పురుగులు కాటేసి చనిపోయిన వారు. నెర్రలు వారిన నేలలను చూసి పురుగుల మందు తాగి, చెట్టుకు ఉరేసుకొని చనిపోయిన సందర్భాలు లెక్కలు మిక్కిలి. ఇటువంటి వాటిని చూసి చలించిన కేసీఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు. 2018 జనవరి 1 నుంచి ఇప్పటి వరకు నిరంతరాయంగా.. దాదాపు ఐదేండ్ల 11 నెలలుగా ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. ఫలితంగా సాగు పెరిగింది. దీనికి అనుగుణంగా దిగుబడి కూడా మూడింతలైంది. ప్రతి ఇల్లూ ధాన్యంతో సిరి, సంపదలతో కళకళలాడుతున్నది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు, మూడెకరాలు ఉన్న అన్నదాత కోటీశ్వరుడైండు. ఈ సందర్భంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటుపై కథనం..

*- మంచిర్యాల, నవంబర్ 13(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

